# నంబాల ఎన్ కౌంటర్‌పై న్యాయవిచారణ జరపాలి

తొర్రూరు, మే 24 వాయిస్ టుడే : సిపిఐ మావోయిస్టు పార్టీ అఖిలభారత కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జించే న్యాయ విచారణ జరపాలని తొర్రూర్ మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం మండల కార్యదర్శి ఎం డి యాకుబ్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరులోని అమరవీరుల స్తూపం వద్ద ఎన్కౌంటర్ల పేరుతో ఆదివాసీలు, అమాయక ప్రజలను చంపటం ఆపాలి అమరులకు జోహార్లు అంటూ వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మావోయిస్టులు కోరినట్టుగా శాంతి చర్చలు జరపటానికి కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని వారు ప్రశ్నించారు. శత్రుదేశం అయిన పాకిస్తాన్ తో సైతం యుద్ధం విరమించి చర్చలు జరపటానికి సిద్ధపడిన కేంద్ర ప్రభుత్వానికి మన దేశ ప్రజలు, రాజ్యాంగం ప్రకారం సర్వహక్కులు ఉన్న ఈ దేశ మావోయిస్టులతో చర్చలు ఎందుకు జరపరని ప్రశ్నించారు. మద్య భారతదేశంలోని అపార ఖనిజ సంపద,గనులు ఈ దేశ ప్రజల ప్రయోజనాలు, వారి అభివృద్ధి కోసం కాకుండా ప్రజలను వంచిస్తూ కార్పొరేట్ భవన జాతి కంపెనీల లాభాల కోసం ఒప్పందాలు చేసుకుంటున్న దుర్మార్గమైన పరిస్థితిని ప్రశ్నించినందుకే అమాయక ఆదివాసి ప్రజలను చంపుతున్నారని ఆరోపించారు. వెనుకబడిన ప్రాంతాలైన ఏజెన్సీలలో అమాయక ఆదివాసి ఏరియాలలో వారి రక్షణ కోసం పెస చట్టం, భారత రాజ్యాంగంలోని 5 షెడ్యూల్,1/70 లాంటి ఎన్నో చట్టాలు ఉన్నా వాటిని లెక్కచేయకుండా భారత ప్రభుత్వం సాగిస్తున్న అప్రకటిత యుద్ధాన్ని విరమించాలని




అన్నారు. ఈ దేశంలో నిరుద్యోగం పేదరికం ఆకలి చావులు వలసలు కుల లింగ వివక్షతలు,ఆధిపత్యం లాంటి సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిజం ఉంటుందని దానిని లేకుండా చేయటం ఎవరి తరం కాదని వారు అన్నారు. పేద ప్రజలపై సాగుతున్న దోపిడీ అణిచివేత పీడనాలను ఐక్యంగా ఎదిరించే చైతన్యం అందించేదే కమ్యూనిస్టు భావజాలం అని దానిని సహించలేని బిజెపి ఆర్ఎస్ఎస్ సంపరివారశక్తులు రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రజలను నిర్మూలించే కార్యక్రమాన్ని చేపడుతున్నారని ఆరోపించారు. వ్యక్తులను చంపటం ద్వారా రాబోయే విప్లవాన్ని ఆపలేరని ఆ సమస్యలను పరిష్కరించడమే తప్ప బాధిత ప్రజలు తమకు తోచిన పద్ధతులలో తిరగబడతారని వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం లక్ష్మణ్, రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్రెడ్డి, ఘోర స్వామి, రైతు సంఘం నాయకులు గజ్జి యాకయ్య సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్, యు సి ఐ జిల్లా నాయకులు అరవపల్లి వెంకన్న, మాచర్ల మురళి, త్వరలో మున్సిపల్ అధ్యక్షుడు మంగళపెల్లి రామస్వామి, సిపిఎం నుండి దిమిటి రవి తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్‌తో భారత్ సైన్యం సత్తాచాటింది

తొర్రూరు, మే 24 వాయిస్ టుడే : ఆపరేషన్ సిందూర్ విజయం పురస్కరించుకుని భారత త్రివిధ దళాల కు వందనం చేస్తూ శనివారం తొర్రూరు పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక రామకృష్ణ థియేటర్ నుండి వెంకటేశ్వర థియేటర్ మీదుగా కూరగాయల మార్కెట్ వరకు జాతీయ జెండాలను చేతబూని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈసందర్బంగా కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ శాసనసభ్యులు మార్తీనేని ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పెహల్గాంవ్ వద్ద హిందువులపై ఉగ్రవాదుల దాడుల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఒకే ఒక్క రాత్రి లో పాకిస్థాన్ లో ఉన్న 9ఉగ్రవాద స్థావరాలను పూర్తి స్థాయిలో ద్వంసం చేయడం జరిగింది అని, సుమారు వంద మంది ఉగ్రవాదుల ను అంతమొందించారని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ భారత్ పై దాడికి యత్నిస్తే వెంటనే వారి మిసైళ్ళను మన త్రివిధ దళాల డ్రోన్ లు,క్షిపణులతో కూల్చివేశారని , తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్ ను అష్ట దిగ్బంధం చేసి భారత్ ముందు మోకరిల్లేలా చేసి , ఉగ్రవాదం,పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో తప్ప మరే విషయం లో చర్చలు లేవంటూ గట్టి హెచ్చరికలు చేశారు అని, పహెల్గాం లో భారత మహిళల సింధూరం చెరిపేసిన ఉగ్రవాదుల ను అంతం చేయడానికి ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్ పై పెద్ద ఎత్తున మన త్రివిధ దళాలు దాడులు చేసి పద కొండు ఏర్ భేస్ లు ద్వంసం చేసి పాక్ ఆర్మీ ని కోలుకోలేని రీతిలో దెబ్బ తీసి ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా మరోసారి నిరూపించింది అని తెలిపారు.భారత సైన్యానికి సంఘీభావం గా ప్రతీ భారతీయుడు విధిగా ఈ తిరంగా ర్యాలీ లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సౌడ రమేష్,లేగా రాం మోహన్ రెడ్డి, గాదె రాంబాబు,కర్ర శ్రీనివాస్ రెడ్డి,కొలుపుల శంకర్, పల్లె కుమార్,పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, సాయిని ఝాన్సీ,అలిసేరి రవిబాబు, భాస్కర్ నాయక్, యాకాంభరం, జంజిరాల నాగరాజు,దొంగరి మహేందర్, సంతోష్, నవీన్, శివ,యాకయ్య,గంధం రాజు ,భరత్,రవి, విష్ణు, శేఖర్ సురేష్,విజయ్ కుమార్,విజయ, మహేష్,వినయ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## నేడే గ్రామపాలన అధికారులు (జీపీవో) పరీక్ష

**– జిల్లాకేంద్రంలోని ఇస్లామీయ కళాశాల పరీక్షా కేంద్రంలో నిర్వహణ**

**అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 23 : గ్రామపాలన అధికారుల (జీపీవో) పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపాలన అధికారుల రాత పరీక్ష నిర్వహణకు వరంగల్ నగరంలోని ఇస్లామీయ కళాశాల పరీక్షా కేంద్రాన్ని కేటాయించినట్లు తెలిపారు. ఈ నెల 25న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే పరీక్షకు 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి 30 నిమిషాల ముందుగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లపై హెచ్‌వోడీ అటెస్టు చేయించాలన్నారు. అలాగే ఐడీ ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరు కావాలని అన్నారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలియజేశారు.



## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**గుడిబండల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**చర్చి ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

హనుమకొండ, వాయిస్ టుడే: నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 8వ డివిజన్ గుండిబండల్ లో 20లక్షలతో సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ మరియు ఆర్ సీసీ స్లాబ్ కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చర్చి ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..**

కాజీపేట 62 వ డివిజన్ రహమత్ నగర్ లో 10 లక్షలతో %జూ×% సెయింట్ జాన్స్ చర్చి ప్రహరీ నిర్మాణం కోసం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. స్థానిక మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. సకాలంలో ప్రహరీ నిర్మాణం పనులు పూర్తి చేయాలని, కావలసిన ఏర్పాట్లు చూడాలని స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, చర్చి సభ్యులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 24 : కొండా దంపతులు ఆదేశం మేర టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకల ను శనివారం నాడు నగరం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు సమక్షంలో వరంగల్ చౌరస్తా లో భారీ కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించరు. ఈ సందర్బంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ కొండా దంపతులు ఆదేశల మేరకు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వాడవాడ ల నిర్వహించి, హాస్పిటల్స్ లో రోగులకు పండ్ల పంపిణీ అలాగే మహేష్ గౌడ్ పేరు మీద దేవాలయాల్లో పూజా కార్యక్రమలు చేపట్టినట్లు తెలిపారు.

మునుముందు మహేష్ కుమార్ గౌడ్ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు అయన తెలిపారు. కొండా దంపతుల నాయకత్వంలో మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ కొత్తపెల్లి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు జారతి రమేష్, కత్తెరసాల వేణుగోపాల్, కురిమిళ్ళ సంపత్, మబ్బు ప్రవీణ్, చిట్టి మల్ల రమేష్, కాసం పున్నం,కార్పొరేటర్లు కావేటి కవిత, ముష్కమల అరుణ సుధాకర్, భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, మాజీ కార్పొరేటర్లు ఎండి యాకుబ్ పాషా,బాసాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కత్తెరసాల శ్రీధర్,షేర్ల కిషోర్ సందెల లాజర్, తదితరులు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.




## స్వచ్ఛమైన పాలను అందించడమే విజయ డెయిరీ లక్ష్యం

**వరంగల్‌లో విజయ డెయిరీ కొత్త ప్లాంట్ ఏర్పాటు కృషి చేస్తా**

**నూతన ఉత్పత్తులను ప్రారంభించిన ఎంపీ కావ్య**

హనుమకొండ, వాయిస్ టుడే: విజయ డెయిరీ యొక్క ప్రధాన లక్ష్యం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన పాలను అందించడమేనని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ లోని విజయ డెయిరీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్రంలోని పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ డైరీ పాలు – పాల పదార్థాల నూతన ఉత్పత్తుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా విజయ డెయిరీ నూతన పాల పదార్థాలను ఎంపీ కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ సహకార రంగంలో కూడా మెరుగైన సేవలు అందించేందుకు కేంద్రంతో అనుసంధానం చేసే రీతిలో తాను చొరవ తీసుకుంటున్నట్లు ఎంపీ వివరించారు. వరంగల్ లో విజయ డెయిరీ కొత్త ప్లాంట్ ఏర్పాటు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో రైతే రాజు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే లోటు బడ్జెట్ అధిగమించి అన్ని సమస్యలను తీరుస్తుంది అని వెల్లడించారు. ప్రస్తుతం విజయ డెయిరీ నూతన ఉత్పత్తులు సామాన్య ప్రజలు వినియోగించుకునే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెయిరీ డెలవప్‌మెంట్ సొసైటీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, జనరల్ మేనేజర్ మల్లయ్య, మధుసూదన్, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష

**జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలు**

**అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ, వాయిస్ టుడే: యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ ఎగ్జామినేషన్– 2025 నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ కోసం హనుమకొండ జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలను కేటాయించినట్లు పేర్కొన్నారు. యూపీఎస్సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష 4141 మంది అభ్యర్థులు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష రెండు సెషన్లలో ఉంటుందన్నారు. మొదటి సెషన్ పరీక్ష నేటి ఉదయం 9:30గంటల నుండి 11:30 గంటల వరకు, రెండో సెషన్ లో పరీక్ష మధ్యాహ్నం 2:30గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు 30 నిమిషాల ముందుగానే చేరుకోవాలన్నారు. ఉదయం 9 తర్వాత, మధ్యాహ్నం 2 గంటల తర్వాత వచ్చే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించరని పేర్కొన్నారు. కావున అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు అందులో పేర్కొన్న గుర్తింపు కార్డులలో ఏదైన ఒక కార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవన్నారు. పరీక్ష కేంద్రానికి అడ్మిట్ కార్డు తో పాటు పెన్ను, పెన్సిల్ లను వెంట తెచ్చుకోవాలన్నారు. చేతి గడియారాలు కూడా అనుమతించబడవని అన్నారు. పరీక్షా కేంద్రంలోనికి ఉదయం 8, మధ్యాహ్నం 1 గంటల నుండి పరీక్ష రాసే అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు.



## టీ జేఎఫ్ 25 వసంతాల మహా సభ పోస్టర్ ఆవిష్కరణ

**– ఆవిష్కరించిన మట్టేవాడ ఏసిపి నందిరాం నాయక్**

టి జే ఎఫ్ 25,సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భన్ని పురస్కరించుకొని ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే 25 వసంతాల మహాసభల ను విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఆర్ లెనిన్ ఆదేశాల మేర వరంగల్ మట్టెవాడ ఏసీపీ నందిరాం నాయక్ చేతుల మీదుగా శనివారం TUWJ H-143 తెలంగాణ ఎలెక్ట్రానిక్ మీడియా వరంగల్ అధ్యక్షుడు మిట్ట నవనీత్ కార్యదర్శి నీలం శివ కోశాధికారి శ్రీనివాస్ అధ్వర్యంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరణ చేసిన వరంగల్ తూర్పు టీజేఎఫ్ జర్నలిస్ట్ లు ఈ కార్యక్రమంలో TEMJU ఉపాధ్యక్షులు ఎండీ అమీర్ సహాయ కార్యదర్శి ప్రభాకర్ యుగంధర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 26 బీసీ కులాలను తిరిగి చేర్చే విషయాన్ని బీసీ కమిషన్ పునరాలోచించాలి

**– జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

వరంగల్ / నర్సంపేట ( వాయిస్ టుడే) మే 24: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 26 బీసీ కులాలను తెలంగాణ బీసీ కులాల జాబితా నుండి తొలగించడం జరిగిందని తొలగించిన ఆ కులాలను మళ్లీ బీసీ జాబితాలో చేర్చాలనే బీసీ కమిషన్ తీసుకున్న నిర్ణయంపై నర్సంపేట బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలానుగుణంగా ఆమోదించినటువంటి రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితాలో 138 కులాలు సామాజిక వర్గాలు ఉన్నాయని అన్నారు. అయితే 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం (2014 లోని 6వ కేంద్ర చట్టం) కింద లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ జీ. వో.ఎం.ఎస్ నెంబర్. 3, 2014 ద్వారా తెలంగాణ రాష్ట్రం కోసం 112 కులాలు /సామాజిక వర్గాల జాబితాను వెనుకబడిన తరగతులుగా స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల జాబితాలో ఉన్నటువంటి 26 కులాలను తొలగించడం జరిగిందని తెలిపారు. అప్పుడు తొలగించిన 26 కులాలను మళ్లీ చేర్చాలని చూడడం సరైన పద్ధతి కాదని అన్నారు. బీసీ జాబితాలో కులాలను చేర్చడమే జరుగుతుంది కానీ బీసీ కులాలకు రిజర్వేషన్ల పెంపు మాత్రం జరగడంలేదని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. తొలగించిన కులాలను మళ్లీ బీసీ జాబితాలో చేర్చాలనే విషయంలో రాష్ట్ర బీసీ కమిషన్ పునరాలోచించాలని డ్యాగల శ్రీనివాస్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి, చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, నర్సంపేట పట్టణ యూత్ కార్యదర్శి గోపగాని నాగరాజు గౌడ్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్ గౌడ్, కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.